క్లుప్తంగా

ఉచిత వైద్యశిబిరం



గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ గొర్రెకుంటలోని వృద్ధుల ఆనంద ఆశ్రమంలో హనుమకొండ రెడ్‌క్రాస్ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలో ఇటీవల మృతి చెందిన గంగుల అరుణ్‌కుమార్ స్మారకార్థం అతడి స్నేహితులు ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో బీఆర్‌ఎస్ నాయకులు సుంకరి శివ, సభ్యులు ఈవీ శ్రీనివాసరావు, రాజయ్య, శివ, నాసం మల్లేశం, రాజు, అశోక్, నాగరాజు ఉన్నారు.

అనుమతి తప్పనిసరి

ఖానాపురం/సంగెం: వినాయక మండపాల వద్ద విద్యుత్ కనెక్షన్లకు తప్పకుండా అనుమతి తీసుకోవాలని ఏఈ సంపత్ సూచించారు. ఈ మేరకు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్యుత్ కనెక్షన్లు తీసుకోకపోతే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అలాగే సంగెం మండల పరిధిలోని గ్రామాల్లో వినాయక ఉత్సవ కమిటీలు వినాయక మండపాలకు అనుమతి తీసుకోవాలని ఎస్సై ఎం.భరత్ సూచించారు. విగ్రహాలు ప్రతిష్ఠించేవారు తప్పనిసరిగా స్థల యజమాని అనుమతి పొందాలన్నారు.

సర్పంచ్‌కు వినతి

చెన్నారావుపేట : మండల కేంద్రంలో హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన స్వామి వివేకానందుడి విగ్రహం, ఆర్టీసీ బస్టాండ్‌ను పరిరక్షించాలని ఫౌండేషన్ అధ్యక్షుడు వేములపల్లి రాజు, తూటి శ్రీనివాస్, కర్ణాకర్, సంతోష్, బాబు, మల్లికార్జున్ అన్నారు. ఈ మేరకు సర్పంచ్ మల్లయ్యకు వినతి పత్రం అందించారు. అనంతరం అధ్యక్షులు రాజు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఏడ దశాబ్దాలు గడిచిపోయినా మండల కేంద్రంలో ఒక్క జాతీయ నాయకుడి విగ్రహం లేదన్నారు.

నిర్మాణ పనులకు శంకుస్థాపన



రాయపర్తి : మండలంలోని జేతురాంతండా గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు బీఆర్‌ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జ్ గుడిపూడి గోపాల్‌రావు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మూనావత్ నర్సింహానాయక్, బిల్లా సుధీర్‌రెడ్డి, సురేందర్‌రావు, మధు, సర్పంచ్ నేతావత్ కిషన్‌నాయక్, అనిల్, రవినాయక్, భోజ్యానాయక్ ఉన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



పర్వతగిరి : మండల కేంద్రంలో ఈనెల 25వ తేదీన అంబేడ్కర్ విగ్రహావిష్కరణ చేయనున్నట్లు సర్పంచ్ చింతపట్ల మాలతిసోమేశ్వర్‌రావు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం విగ్రహావిష్కరణ కరపత్రాలను ఆవిష్కరించారు. అన్ని కుల సంఘాల నాయకులు, కవులు, రచయితలు, కళాకారులు, అంబేడ్కర్ వాదులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ప్రతిభను ప్రోత్సహించేందుకు జానపద మహోత్సవాలు

కళాకారుల్లో ప్రతిభను ప్రోత్సహించేందుకు జానపద మహోత్సవాలు నిర్వహిస్తున్నామని పర్వతగిరి సర్పంచ్ చింతపట్ల మాలతిసోమేశ్వర్‌రావు అన్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం కరుణశ్రీ ఈవెంట్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్ ఆధ్వర్యంలో జానపద మహోత్సవం నిర్వహించారు.

ఆర్థికసాయం



దుగ్గొండి : మండలంలోని మల్లంపల్లికి చెందిన నిగ్గుల శ్రీనివాస్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. కాగా బీఆర్‌ఎస్‌లో చేరిన రోజే మృతి చెందడటంతో బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పెద్ది అండగా నిలిచారు. రూ.50 వేల ఆర్థికసాయాన్ని అందించగా మాజీ సర్పంచ్ బైరి లలిత-వెంకటరమణారెడ్డి మరో రూ.50 వేలు కలిపి రూ. 1లక్ష ఆర్థికసాయాన్ని మృతుడి కూతురు కృతిక పేరున బ్యాంక్‌లో జమ చేసి ఆదివారం బాండ్ అందించారు.

ఖానాపురం: జెండాకు వందనం చేస్తున్న ప్రజాప్రతినిధులు



నర్సంపేట రూరల్: రామవరంలో సర్పంచ్ కొడారి రవి



చెన్నారావుపేట: ఎంపీడీఓ కార్యాలయంలో..



జాతీయ సమైక్యతా దినోత్సవం

తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



దుగ్గొండిలో ..



వర్ధన్నపేట: ఎంపీడీఓ కార్యాలయంలో..



చెన్నారావుపేటలో..



నల్లబెల్లిలో.. ఎంపీపీ సునీత



రాయపర్తి: అమరవీరుల స్తూపం వద్ద జెండాకు వందనం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



నల్లబెల్లి: తహసీల్దార్ కార్యాలయంలో..



ఖానాపురంలో..



వర్ధన్నపేట: మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న వైస్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ తదితరులు



నెక్కొండ: జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచ్



సంగెం: ఎంపీడీఓ కార్యాలయంలో..



రాయపర్తి: పెర్కవేడులో.. సర్పంచ్ తారశ్రీ



ఖానాపురం: జెండావిష్కరణ చేస్తున్న ఎంపీపీ



పర్వతగిరిలో..



రాయపర్తి: ఎంపీడీఓ కార్యాలయంలో..

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

సంగెం : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు ఆదివారం హనుమకొండలోని తన నివాసంలో ఎమ్మెల్యే ధర్మారెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి పేదింటి ఆడబిడ్డల పెళ్లికి ఎంతో ఆసరాగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, గుండేటి బాబు, సారంగపాణి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

విద్రోహ దినంగా పాటించాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

నర్సంపేట : సెప్టెంబర్ 17 విమోచన దినం కాదని అది ముమ్మాటికి తెలంగాణకు విద్రోహ దినమేనని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఎలకటి రాజేందర్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఆదివారం సెప్టెంబర్ 17ను విద్రోహ దినంగా పాటించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 హైదరాబాద్ రాజ్యం ప్రజలు ఆర్థిక, రాజకీయ, సామాజిక దాడులకు గురైన చీకటి రోజు మాత్రమే అన్నారు. ప్రజలను మతం పేరిట విభజించి పాలించడానికి నాటి నుంచి నేటి వరకు సెప్టెంబర్ 17 విద్రోహాన్ని విమోచనగా నమ్మించే కుట్రలను బీజేపీ నాయకులు సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు జక్కుల తిరుపతి, గట్టి కృష్ణ, సారంగపాణి, మల్లన్న, సాంబన్న, పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి గుర్రం అజయ్, పీవైఎల్ జిల్లా నాయకులు రంజిత్, బిక్షపతి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి



నల్లబెల్లి: పండ్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ



వర్ధన్నపేట: పూజలు చేస్తున్న విశ్వబ్రాహ్మణులు

నల్లబెల్లి : మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు ఆసం చంద్రమౌళి పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ ఊడుగుల సునీత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విరాట్ విశ్వకర్మ సేవలను కొనియాడారు. అనంతరం ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేశారు. కొత్తపల్లి రమణాచారి, అరిగెల చంద్రచారి, గొట్టిముక్కల రమణాచారి, నాయకులు వడ్లూరి లక్ష్మయ్య, బ్రహ్మచారి, నవీన్, సతీష్, సదాచారి, సంతోష్, నర్సింహస్వామి, గణపతి, మొగిలితో పాటు తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో..

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లంద గ్రామంలో విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలను నిర్వహించారు. విశ్వకర్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు మంచోజు సత్యనారాయణచారి, నాయకులు శంకపెల్లి కనకచారి, రాగి విశ్వరూపాచారి, వేమునూరి శంకర్, శ్రీపాది దేవేంద్రచారి, సిద్దోజు సురేష్, శ్రీపాద నాగరాజు, బాలోజు రాజు, రామగిరి శ్రీనివాస్, చారి తదితరులు పాల్గొన్నారు.

‘అక్రమ కేసులు పెట్టడం సరికాదు’



మాట్లాడుతున్న చెన్నారెడ్డి తల్లి విజయ

చెన్నారావుపేట : ప్రజల తరఫున పోరాటాలు చేస్తున్న ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని బీఎస్పీ నర్సంపేట ఇన్‌చార్జ్ గుండాల మదన్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్‌నాయక్ అన్నారు. ఈ మేరకు జల్లీ గ్రామంలో తొగరు చెన్నారెడ్డి, ఎంపీపీ విజేందర్ కుటుంబ సభ్యులను ఆదివారం వారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులకు, బీసీలకు, రైతులకు జరుగుతున్న అక్రమాలపై ప్రశ్నించినందుకే వీరిపై కేసులు పెట్టి టాస్క్‌ఫోర్స్ అధికారులచే చిత్రహింసలు పెట్టించడం సరికాదన్నారు.

ప్రజలే బుద్ధి చెబుతారు..

అన్యాయాన్ని ప్రశ్నించిన తన కుమారుడు చెన్నారెడ్డి, ఎంపీపీ విజేందర్‌పై కేసులు పెట్టించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని సొసైటీ మాజీ వైస్ చైర్మన్ చెన్నారెడ్డి తల్లి విజయ అన్నారు. ఈ మేరకు జల్లీ గ్రామంలోని తని ఇంటి ఆవరణలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాజకీయంగా ఆదుకున్న కుటుంబానికి వెన్నుపోటు పొడుస్తావా అంటు మండిపడ్డారు. భయాభ్రాంతులకు గురిచేస్తే భయపడేది లేదన్నారు. ఈ సమావేశంలో విజేందర్ భార్య విజయ, మాజీ సైనికుడు చింతకింది శివకృష్ణ, మంద శంకర్, యాట శ్రీనివాస్, నూనె స్వామి, చిన్నరాజు, శరత్, వీరన్న, అజయ్, అసీఫ్, తదితరులు ఉన్నారు.

‘విజయభేరి’కి తరలిన కాంగ్రెస్ నాయకులు



దుగ్గొండి: గిర్నిబావి నుంచి..



చెన్నారావుపేట: తరలివెళ్తున్న నాయకులు

హైదరాబాద్ తుక్కుగూడలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయభేరి బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. వివిధ గ్రామాల నుంచి బయలుదేరిన వాహనాలకు నాయకులు జెండా ఊపి ప్రారంభించారు. - సాక్షి నెట్ వర్క్



వర్ధన్నపేట: సభకు వెళ్తున్న వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న కే.ఆర్. నాగరాజు



ఖానాపురం: ధర్మరావుపేటలో..



సంగెం నుంచి తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నేటి నుంచి నవరాత్రులు

సంగెం : గణేశ్ నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయి. ఏకదంతుడిని కొలిచేందుకు భక్తులు సన్నద్ధం అవుతున్నారు. నేటి నుంచి గణపతి నవరాత్రులను జరుపుకునేందుకు వాడవాడలా వినాయక మండపాల ఏర్పాట్లలో నిర్వాకులు నిమగ్నమైనారు. మండలంలో సుమారు 160కి పైగా మండపాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు పోలీసుల రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. కుల, యువజన సంఘాల ఆధ్వర్యంలో మండపాలను అలంకరించేందుకు యువకులు ఆసక్తి చూపుతున్నారు. గతేడాదికంటే ఈసారి అలంకరణలో తీసిపోకుండా ముస్తాబు చేస్తున్నారు. సోమవారం నుంచి తొమ్మిది రోజులపాటు వినాయకుడిని కొలుస్తూ భజన కార్యక్రమాలు చేసేందుకు నిర్వాకులు సిద్ధపడుతున్నారు.

జోరుగా వినాయక విగ్రహాల విక్రయాలు

రాయపర్తి : వినాయక చవితి సందర్భంగా మండల కేంద్రంలో వ్యాపారులు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడంతో భక్తులు అధిక సంఖ్యలో కొనుగోలు చేశారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బాధ్యులు

రాయపర్తి : మండలంలోని తిర్మలాయపల్లిలో ఆదివారం పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కార్యకర్తలు చిలుముల్ల అశోక్, చిదురాల కుమార్, చిదురాల యాకయ్య, సోమక్క, రాజు, సాలమ్మ, నర్సయ్య, అన్నపూర్ణతోపాటు 15 మంది బీఆర్‌ఎస్‌లో చేరగా బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచ్ గజవెల్లి అనంతప్రసాద్, గ్రామ అధ్యక్షుడు దోకుడు దేవేందర్, యాదగిరి, గుడి యుగేందర్‌రెడ్డి, మారయ్య, మల్లయ్య, సుధాకర్, చిన్న యాకయ్య,సీహెచ్ యాకయ్య పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

నర్సంపేట : ఫొటోగ్రఫీ రంగంలో ఉన్న వాళ్లు ఐకమత్యంతో ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ అభివృద్ధి చెందాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు నర్సంపేట మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల ఫొటో గ్రాఫర్స్ గుర్తింపు కార్డులను ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గాద లింగమూర్తి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐకమత్యంతో కలిసి కట్టుగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. ఫొటో గ్రాఫర్లు తమకు ఫొటోగ్రఫీ రంగానికి సంబంధించిన కెమెరాలు, తదితర టెక్నాలజీని అందుకోవడానికి సబ్సిడీ రుణాలు అందించాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ గుంటి రజనికిషన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

‘గృహలక్ష్మి’ పనులు ప్రారంభం

దుగ్గొండి /నర్సంపేట రూరల్ / సంగెం : దుగ్గొండి మండలంలోని చాపలబండ గ్రామంలో ఒకే రోజు 16 మందికి గృహలక్ష్మి పథకం ద్వారా మంజూరైన ఇంటి నిర్మాణ పనులను జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు. మండలంలోని 34 గ్రామ పంచాయతీల పరిధిలో 2,100 మంది లబ్ధిదారులు గృహలక్ష్మి పథకానికి అర్హత సాధించారన్నారు. అలాగే నర్సంపేట మండలంలోని ముత్తోజిపేటలో గృహలక్ష్మి పథకాన్ని సర్పంచ్ గోలి శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు. సంగెం మండలంలోని ఎల్గూర్ రంగంపేటతో పాటు ఆయా గ్రామాల్లో గృహలక్ష్మి పథకం లబ్ధిదారులు ముగ్గు పోసుకోగా ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

వర్ధన్నపేట / పర్వతగిరి / నెక్కొండ / నల్లబెల్లి: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని వర్ధన్నపేట మండలం కడారిగూడెం సర్పంచ్ మంద సతీష్, పర్వతగిరి మండలం చింతనెక్కొండ సర్పంచ్ గటిక సుష్మమహేష్ అన్నారు. సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛ పర్యవేక్షణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయా గ్రామాల్లోని పరిసరాలను పరిశుభ్రం చేశారు. నెక్కొండ మండలంలోని అలంకానిపేట గ్రామంలో సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి ఆదివారం స్వచ్ఛతాహి కార్యక్రమాన్ని చేపట్టారు. పరిసరాల శుభ్రతలో ప్రజలు భాగస్వాములు కావాలని నల్లబెల్లి ఎంపీపీ ఊడుగుల సునీత అన్నారు. మండల కేంద్రంలో స్వచ్ఛతా హి సేవా-2023 కార్యక్రమాల్లో భాగంగా శ్రమదానం నిర్వహించారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

ఖానాపురం : గ్రామాభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని సర్పంచ్ వెన్ను శృతిపూర్ణచందర్ అన్నారు. ఈ మేరకు మండలంలోని ధర్మరావుపేటకు చెందిన విలేజ్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు, యువజన సంఘాల బాధ్యులు రూ.6.50లక్షల విరాళాలు సేకరించి స్వర్గరథం కొనుగోలు చేసి గ్రామ పంచాయతీకి ఆదివారం అందజేశారు.

పారెటాకు కోసం అడవికి!

గీసుకొండ : మండలంలోని మరియపురం సర్పంచ్ అల్లం బాలిరెడ్డి గ్రామంలోని పొదుపు సంఘాల మహిళల కోసం ప్లాస్టిక్ రహిత ఇస్తరాకులు తయారు చేసే యూనిట్ ఏర్పాటుకు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం పస్రా-తాడ్వాయి మధ్య గల అటవీ ప్రాంతానికి వెళ్లారు. పస్రాకు 31 కి.మీ దూరంలో గుట్టల మధ్యలో ఉన్న బంధాల అనే కోయలగూడెంలో పారెటాకు (క్రీపర్) మొక్కలు ఉన్నాయని తెలుసుకుని అక్కడికి వెళ్లి వాటి గురించి తెలుసుకున్నారు. వీటిని తమ గ్రామంలో నాటడానికి కార్యాచరణ రూపొందిస్తున్నామని సర్పంచ్ బాలిరెడ్డి పేర్కొన్నారు.

ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

నర్సంపేట/పర్వతగిరి : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను ఆదివారం బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు నర్సంపేట పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్లో, పర్వతగిరి మండలంలోని చింతనెక్కొండ గ్రామంలో మోదీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండిలో..

దుగ్గొండి : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాలలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. దుగ్గొండి మండలంలోని గిర్నిబావిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.

బైక్ ఢీకొనడంతో వ్యక్తికి తీవ్రగాయాలు

రాయపర్తి : ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తిని వెనక నుంచి బైక్ ఢీకొట్టిన ఘటనలో ఆటోలో ఉన్న వ్యక్తికి తీవ్రగాయాలు కావడంతోపాటు బైక్‌పై వెళ్తున్న వ్యక్తికి స్వల్పగాయాలైన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మండలకేంద్రానికి చెందిన గూబ రాజు ఆటోలో సైడు కడ్డీపై కూర్చొని ప్రయాణిస్తున్నాడు. ఈ క్రమంలో మండలకేంద్రం శివారు గుబ్బడిబోడుకింది తండాకు చెందిన సోమ్లా ద్విచక్ర వాహనంపై మండలకేంద్రానికి వస్తున్నాడు. ఇద్దరూ ఒకేవైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో బైక్ వెనక నుంచి ఆటోను ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న గూబ రాజుకు కాలి ఎముక విరగడంతోపాటు తీవ్రగాయాలయ్యాయి. బైకుపై వస్తున్న సోమ్లాకు సైతం గాయాలయ్యాయి. ఇద్దరిని 108 వాహనంలో ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

తెలంగాణ విమోచన దినోత్సవం



సంగెం : మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఆదివారం నిర్వహించారు. బీజేపీ పరకాల ఇన్‌చార్జ్ డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి, జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్, నాయకులు బెజ్జెంకి శేషాద్రి, వడ్డి దేవేందర్‌రెడ్డి, దామెర్ల చంద్రమౌళి, జక్క చేరాలు, ల్యాదల్ల రమణ, వీరయ్య, వెంకన్న, కొమ్మాలు, కోటేశ్వర్, కృష్ణ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.